# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 09, జులై 2023 — 8 పేజీలు


## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు



2లో...

### జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సోషల్ మీడియాలో ఒక వర్గానికి చెందిన తప్పుడు పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఇరువర్గాల మధ్య వైషమ్యం సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టునటువంటి ఆనంద్‌పై ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా పోస్టులు చేసిన గ్రూప్ అడ్మిన్‌పై, అందులో సభ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.



వివరాలు 2 లో..

## ఎప్పుడు కూలుతుందో....

# ఏమో

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు



*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మనబడి కార్యక్రమం తలమడుగు మండ లంలో కనబడడం లేదు. మండలం లోని గిరిజన గ్రామమైన డోర్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ భవనం లోనే ఉపాధ్యా యులు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల భవనం స్లాబు పైకప్పు పెచ్చు ఊడి పడు తుండడంతో ఉపాధ్యా యులు, విద్యార్థులు తమ తలలపై ఎక్కడ పడతా యోనని భయాం దోళన చెందు తున్నారు.

- సామాన్యులకు అందుబాటులో లేని పరిస్థితి...
- వారం రోజుల్లో రూ.120 దాటిన మిర్చి, టమాట ధరలు
- రూ.500 తీసుకెళ్లిన వారానికి సరిపడ రాని పరిస్థితి
- ప్రభుత్వమే ధరలను అదుపు చేయాలని కోరుతున్న ప్రజలు....



వివరాలు 2 లో..

## భగ్గుమంటున్న కూరగాయల

# ధరలు

కూరగాయల సాగుపై ఆసక్తి చూపని రైతులు



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు పెరుగుదల ప్రజలకు భారంగా పరిణమించి ఒక వైపు నానా అవస్థలు పడుతుంటే మరోవైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు వీటి ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. రోజువారీ కూలీల పరి స్థితి అధ్వా నంగా తయా రైంది.

## జిల్లాలో సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం

# పూర్తి కావాలి

**- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్**



వివరాలు 7 లో..

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :*

మంచిర్యాల జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించిన సిఎంఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని బాయిల్డ్, పారా బాయిల్డ్ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లులను తనిఖీ చేయడం జరిగిందని, 2022-23 సంవత్సరానికి గాను జిల్లాలోని రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన సిఎం ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఘోర రోడ్డు....

# ప్రమాదం

## నలుగురి మృతి

- వీరిలో ఒకే కుటుంబానికి చెందిన వారు ముగ్గురు
- ఇచ్చోడలోని ఓ చర్చిలో ప్రార్థనలు ముగించుకుని ఇంటికి వస్తుండగా ఘటన
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి



2లో...

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

గుర్తుతెలియని వాహనం శనివారం రోజు తెల్లవారుజామున ఆటోను ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు మృతిచెందారు. ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి వద్ద 44వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి అర్ధరాత్రి అతివేగమే ముఖ్య కారణమని పోలీసులు తెలిపారు. ఇచ్చోడలోని ఓ చర్చిలో ప్రార్థనలు ముగించుకుని తిరిగి ఆటోలో ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఆగదు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా నిర్మల్ జిల్లాలో ముధోల్ మండల కేంద్రంలో గత 3 రోజుల నుంచి నిరవదిక సమ్మె చేస్తున్న కార్మికుల స్థానిక సర్పంచ్, గ్రామపంచాయతీ సెక్రటరీ కార్మికులను భయ బ్రాంతులకు గురిచేయడం చేస్తున్నా రన్నారు. సమ్మె విరమింప చేస్తారా లేదా అని బెదిరిస్తున్నారని, లేకుంటే మిమ్ములను విధుల నుంచి తొలగిస్తామని కార్మికులతో ఫోన్లో బెదిరిస్తున్న సర్పంచ్. ఏ విధంగా పంచాయతీ సెక్రటరీల తీరు మార్చుకోవాలని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటి విజ్ఞప్తి చేస్తుంది. లేనిపక్షంలో పోరాటం, గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నాం. కార్మికులనుద్దేశించి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుంచి గ్రామపంచయాతీ కారఇ్మకులు 11 పిఆర్‌సిని వర్తింపచేయాలని పోరాటాలు చేస్తున్నా



రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు , గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మేము నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పనివారిని వేసింది తప్పా వేతనాలు చెల్లించడంలో ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవచూపలేదు. జీవో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చేసి పనిభారాన్ని పెంచిందన్నారు. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సురెన్స్ ఇస్తామని చెప్పి సీఎం కేసీఆర్ హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించా లన్నారు. ప్రమాదభీమా 10 లక్షలు చెల్లించాలని, 60 సంవత్సరాలు పైబడిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు భూమన్న, మండల అధ్యక్షుడు అక్షయ్, ఉపాధ్యక్షులు రవి, గంగాదర్, శంకర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.శంకర్, సహాయ కార్యదర్శిలు రతన్, సాయినాథ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# అకాశానంటిన కూరగాయల ధరలు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

**మొదటి పేజి తరువాయి :** పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీలు ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురౌవుతూన్నారు. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, క్యాప్సికం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు కిలో రూ.100కు పైగా పెరిగాయి. కిలో మిర్చి రూ.120 నుండి వరకు, బీన్స్ రూ.120 నుండి 160, టమాట రూ.100 చిక్కుడు కాయలు రూ.70 నుండి 100 ధర పలుకుతుంది. ఆకుకూరల ధరలు కూడా కిలో రూ.80కి చేరడం, మిగిలిన కూరగాయలు కూడా కిలో రూ.80 నుండి 100 వరకు చేరాయి. ఉల్లిపాయ కిలో రూ.25 బంగాళాదుంప కిలో రూ.30 నుండి 35 వరకు ధర పలుకుతుంది. అల్లం కిలో ధర రూ.300 చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ధరలు రిటైల్ మార్కెట్లో విపరీతంగా పెరిగాయి. రైతు బజార్‌లో కొత మేరకు ధరలు తక్కువఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప కూరగాయల సాగుకు రైతులు ఆశక్తి చూపడం లేదు. పంట సాగు చేసిన గిఉట్టబాటు ధర లేక దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుంది. వాతావరణం అనుకూలించకపోవడం, నిర్దేశించిన ఎకరాల్లో కూరగాయలు సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ ఏడాది వేసవి అకాల వర్షాలు, ఈదురుగాలు, వడగండ్ల వానకు సాగు చేసిన పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసాల్లో రెండు, మూడు పర్యాయాలు ఆకాల వర్షాలు వడగండ్ల వానలు వచ్చిన సంగతి తెలిసిందే, వేలాది ఎకరాల్లో వరితో పాటు కూరగాయలలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రల నుండి దిగుమతి చేసుకునే పరిస్థితులు అనుకూలంగా లేవు, ఉత్పత్తి తగ్గి వినియోగం పెరగడంతో ధరలు కూడా సామాన్యులకు అందకుండా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే కూరగాయలు కొనలేక ప్రజలు పచ్చడి మెతుకులతో కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**-కూరగాయల సాగుపై ఆసక్తి చూపని రైతులు.....**

ఏటా కూరగాయాల పంటల సాగు తగ్గుతుంది. ఒక వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికి వాతావరణం పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెరగడం, అధికంగా శ్రమ పడాల్సి రావడం, చీడపీడల బెడద, గిట్టుబాటు ధర లభించకపోవడం, తదితర కారణాలు వెంటాడుతుండంతో రైతులు ముందుకు రావడం లేదు, కూరగాయల సాగు పట్ల ఉత్సాహం చూపడం లేదు. ఆరుగాలం కష్టించి కూరగాయల పంటలు సాగు చేసినా, తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో నైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుంది. దీంతో కూరగాయల ఉత్పత్తి తుగ్గతుంది. రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు.

**-ప్రభుత్వం కూరగాయల పంటలపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి....**

ప్రభుత్వం యువరైతులను ప్రోత్సహించాలి, నాణ్యమైన విత్తనాలను అందించి, సమయానుకులంగా ఎరువుల అందుబాటులో ఉంచినట్లయితే నకిలీ విత్తనాల బెడద నుంచి ఎరువులను ఎక్కువ రేట్లకు అమ్మె దళారుల నుంచి, ముప్పును తప్పించుకోగలుగుతారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి, వారి వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ, పంటల దిగుబడికి సరైనా మార్గదర్శనం చేయాలి. దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా రైతులే స్వయంగా విక్రయించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి. తమ దిగుబడులను కాపాడుకునేందుకు కోల్డ్ స్టోరేజిలను, గిడ్డంగులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి. మార్కెటింగ్ సౌకర్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కల్పించినప్పుడే వారికి భరోసా వచ్చి ఈ కూరగాయల సాగు వైపు మల్లే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనప్పటికి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా అదుపు తప్పిన కూరగాయల ధరలను అదుపు చేయడంలో పాలకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-మధ్యాహ్న భోజనం, నిర్వహించే ఏజెన్సీలకు తప్పని తిప్పలు....**

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు కూరగాయల ధరల పెరుగుదల భారమైంది. తమకు ప్రభుత్వం చెల్లించే బిల్లులు పెరిగిన కూరగాయల ధరలను పోల్చుకుంటే మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించలేమంటున్నారు. అప్పుల పాలు కాకతప్పదని వాపోతున్నారు. అదేవిధంగా సంక్షేమ హస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కూరగాయల ధరలు పెరగడంతో నష్టం వస్తుందని ఏజెన్సీలు నిర్వహించే టెండర్ దారులు ఆవేదన వ్యకతం చేస్తున్నారు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే పేద విద్యార్థుల కడుపు నింపడం కష్టతరమయ్యే పరిస్థితులు గోచరిస్తున్నాయి.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్‌లు
# పెడితే కఠిన చర్యలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

**మొదటి పేజి తరువాయి :** సోషల్ మీడియాలో ఒక వర్గానికి చెందిన తప్పుడు పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల ఇరువర్గాల మద్య వైషమ్యం సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టునటువంటి ఆనంద్‌పై ఖానాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా పోస్టులు చేసిన గ్రూప్ అడ్మిన్‌పై, అందులో సభ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్నటువంటి పుకార్లను ఎవరూ కూడా నమ్మవద్దని, ఆవేశాలకు లోనై శాంతి భద్రతలకు భంగం కలగచేయవద్దని సూచించారు. ఎవరైనా సోషల్ మీడియాలో ఫేక్ సోస్టులు, వీడియోలు వైరల్ చేసి మతపరమైన విద్వేషాలు సృష్టించి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మల్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉన్న సోషల్ మీడియా యూనిట్ మీ మీద 27/7 నిఘా ఉంటుందని అన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం
# నలుగురి మృతి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*



**మొదటి పేజి తరు వాయి :** గుర్తు తెలియని వాహనం శనివారం రోజు తెల్లవారుజామున ఆటోను ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఐదుగురు తీవ్రంగా గాయ పడ్డారు. గుడిహ త్నూర్ మండలంలోని మేకలగండి వద్ద 44వ జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి అర్ధరాత్రి అతివేగమే ముఖ్య కారణమని పోలీసులు తెలిపారు. ఇచ్చోడలోని ఓ చర్చిలో ప్రార్థనలు ముగించుకుని తిరిగి ఆటోలో ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు రవీంద్రనగర్ కాలనీకి చెందిన వారిగా నిర్ధారించారు. క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరు ఇంద్రవెల్లి మండలంలోని కేస్లగూడ గ్రామానికి చెందిన పొచ్చన్న కుటుంబంగా గుర్తించారు. వీరు ఆదిలాబాద్ పట్టణంలో కొంతకాలం నుంచి నివాసం ఉంటున్నారు. మిగతావారు తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్షతగాత్రులను రిమ్స్‌కు తరలించి చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు. సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి పరిశీలించి మాట్లాడుతూ గుడిహత్నూర్ నుంచి ఆదిలాబాద్ వరకు గల ఈ జాతీయ రహదారిపై ఎన్నో మలుపులతో కూడుకుని ఉన్నందున ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి వచ్చే క్రమంలో భారీ వాహనాదారులు ఇందనం పొదుపుచేయాలని ఉద్దేశంతో వాహనాలను న్యూట్రల్లో ఉంచి నడపడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాల నివారణ చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ఘటనపై బజార్ హత్నూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎప్పుడు కూలుతుందో ఏమో..!

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

**మొదటి పేజి తరువాయి :** ఎప్పుడు కోలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాఠశాలపై పక్కన ఉన్న చెట్టు సైతం పాఠశాలపై పడిపోయి వంగిపోయింది. ఈ చెట్టుతో ఎప్పుడు అది కూడా కూలుతుందోనని భయంతో పిల్లలు తల్లిదండ్రులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని చూస్తున్నట్లు ఇక్కడ పరిస్థితి మారింది. గత నాలుగు సంవత్సరాల కిందట కూడా పాఠశాలలో పిల్లల్ని చేర్చకపోవడం కూడా ఇదే కారణంగా తెలుస్తోంది. ఎలాగోలా మళ్లి విద్యార్థులను చేర్పించిన మూడు, నాలుగు సంవత్సరాల తర్వాత పిల్లలను, పాఠశాలను మాత్రం మండల అధికారులు గానీ,



ప్రజాప్రతినిధులు గానీ ఎవరు పట్టించుకోవడం వల్లే పాఠశాల ఈ గతి పట్టిందని విద్యార్థుల తల్లిదండ్రులుఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఈ పాఠశాలలో 22 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు వేరే పాఠశాలకు వెళ్లడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాఠశాలలోని విద్యార్థులు ఒకే గదిలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుకుంటున్నారు. ఈపాఠశాలలోని విద్యార్థులందరికీ ఒకే టీచర్ ఉండడం ఇంకొక సమస్యగా మారింది. ఇదిలా ఉంటే వర్షాకాలం వర్షం కురిస్తే పాఠశాల ఆవరణలో భారీగా వర్షపు నీరు చేరి బురదమయంగా మారుతోంది. దీనిని చూసిన గ్రామ సర్పంచ్ ఆగ్రామం దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి పనులు నడవడంతో అక్కడి నుంచి మొరం కుప్పలను తెప్పించి పాఠశాల ఎదుట పోయించారు. కానీ 25 రోజులు గడుస్తున్నా ఆ కుప్పలను



చదును చేయించడం లేదు. శనివారం ట్రైనింగ్ కలెక్టర్ పాఠశాలను సందర్శించి ఆ కుప్పలను అలా చదును చేయకుండా ఉంచడం వల్ల పిల్లలు పడే అవకాశాలున్నాయని, ఇన్ని రోజులైనా చదును చేయించకపోవడంపై సర్పంచ్‌పై ట్రైనింగ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేవారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తామని చెబుతున్న అధికారులు, పాలకులు శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలపై దృష్టి సారించడం లేదు. మన ఊరు–మన బడి పథకానికి ఈ పాఠశాలను అధికారులు ఎంపిక చేయకపోవడంతో గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిల భవనాన్ని తొలగించడమో లేక మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

# నీటి సమస్యను తొలగించిన మున్సిపల్ చైర్మెన్

<u>ఖానాపూర్, ప్రభాతవార్త :</u>

ఖానాపూర్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో రెంకోన వాగు వద్ద మూడు రోజుల క్రితం బావిలో మోటారు వెల్డింగ్ కాలిపోయి పాడైనటువంటి మోటార్‌ను రిపేర్ చేయించామని ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల కిందట రింకోన వాగు వద్ద ఉన్న బావిలో పాడైనటుంటి మోటారును మరమ్మత్తులు చేయించి, ఎప్పటిలాగా నీరు అందించేలా చేయించామని, ఈ మోటారు పైప్‌లైన్ వాటర్ సప్లై సుభాష్ నగర్ కాలనీకి వెళ్తుందని అన్నారు. సుభాష్ నగర్ కాలనీ వాసులకి ఇక నీటి సమస్య ఉండదని అన్నారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపాలిటీ వాటర్ సప్లై మనోహర్, సానిటేషన్ ఇన్స్‌పెక్టర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన శ్రీహరిరావు, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>



సారంగాపూర్ మండలం జామ్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు శ్రీహరిరావు సారంగాపూర్ జడ్పీటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డిలు శనివారం రోజు పరామర్శించారు. గ్రామానికి చెందిన గుద్దేటి లక్ష్మీనారాయణ, సమీర్, అలిమొద్దిన్‌లు ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథ్ రాజేశ్వర్, షేక్ సలీమొద్దిన్, గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతులు, నియామకాలకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

**-టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్**

<u>భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:</u>

ఉపాధ్యాయుల బదిలీలపై ఉన్నత న్యాయస్థానంలో ఉన్న కేసు పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, సాధ్యం కాని యెడల పదోన్నతులు, నియామకాల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం శనివారం భద్రాచలంలో సంఘం ప్రాంతీయ కార్యాలయంలో బి.కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా చావ రవి మాట్లాడుతూ.. పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉండటం వలన పిల్లలకు నాణ్యమైన విద్య అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళీలు భర్తీ అవుతాయన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో 21 జిల్లాలకు డీఈఓ పోస్టులు, నియోజకవర్గానికి ఒక డిప్యూటీ ఈఓ పోస్టు, ప్రతి నూతన మండలానికి ఒక ఎంఈఓ పోస్టు మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం సర్వీసు పర్సన్స్‌ను, ఉపాధ్యాయ ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారానికి దశలవారీ ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు మాట్లాడుతూ.. గత పిఆర్సి సిఫారసు మేరకు ఏజెన్సీ హెచ్చార్యే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కెజిబివి సమస్యలపై ఈనెల 20న చలో ఎస్పీడీ ఆఫీస్, గురుకుల ఉపాధ్యాయుల సమస్యలపై జూలై 17న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ, ఉపాధ్యక్షులు బి.మురళీమోహాన్, కోశాధికారి ఎస్.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు డి.తావుర్య, ఎస్.విజయకుమార్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**- ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలం**

**రాబోయే రోజుల్లో ఖానాపూర్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం**

**- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మబొజ్జు పటేల్**

<u>కడెం, ప్రభాతవార్త :</u>



మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పర్యటించారకు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్ యాదవ్‌ను శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే సాఫీగా అయ్యిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే అని అన్నారు. నేడు బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు, సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో ఖానాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని, పట్టణ అధ్యక్షులు వాజిద్ ఖాన్, భూషణం , శ్రీను, బబ్లూ, రఫిక్, ముస్కు రాజు, సోమ రెడ్డి, రాజన్న, లింబన్న, శ్రీను, నర్సాగౌడ్, అశోక్, బ్రహ్మాచారి, యాదగిరి, జగన్‌రెడ్డి, చాంద్‌పాషా, సుధాకర్, ఇశ్రు, రాజన్న, ధర్మయ్య, రహీం, రమేష్, తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>

నిర్మల్ పట్టణంలోని జయశంకర్ చౌరస్తా వద్ద శనివారం రోజు నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేయడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా 50 వాహనాలు తనిఖీ చేయగా అందులో నంబర్‌ప్లేట్ లేని వాహనాల వారికి నంబర్‌ప్లేట్ ఫిట్ చేయించడం జరిగిందని, అలాగే వాటి వాహనాలపై ఉన్న ఫైన్‌లను కట్టించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే లైసెన్స్‌లేని సుమారు 22 మందికి డీఎస్పీ జీవన్‌రెడ్డి ఆదేశాల మేరకు లైసెన్స్ కోసం స్లాట్ బుకింగ్ చేయించడం జరిగిందన్నారు. ఏఎస్ఐ వర్మ, ట్రాఫిక్ సిబ్బంది రవి, మోయిన్, యశ్వంత్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ ప్రభుత్వ స్వీపర్స్ సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు

<u>నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :</u>



తెలంగాణ ప్రభుత్వ స్వీపర్స్ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలకు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావు శనివారం రోజు సంఘీభావం తెలిపారు. వారి డిమాండ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

<u>కడెం, ప్రభాతవార్త :</u>

పలు వ్యాధులబారిన పడి దవాఖానాల్లో చికిత్స పొందుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని మాసాయిపేట్ సర్పంచ్ రాముగౌడ్ అన్నారు. శనివారం రోజున ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖశ్యామ్ నాయక్ ఆదేశాల మేరకు నాగిళ్ల హనుమంతుకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.26000 చెక్కును గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేయడం జరిగింది. నేరెళ్ల రాజేశ్వర్, కాశీం పోచన్న, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల తల్లితండ్రుల నూతన కమిటి అధ్యక్షులుగా ప్రభాకర్

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>

సారంగాపూర్ మండలం జామ్ సాంఘీక గురుకుల పాఠశాలలో శనివారం రోజున ప్రిన్సిపాల్ రామకళ్యాణి ఆధ్వర్యంలో తల్లితండ్రుల నూతన కమిటీ ఏర్పాటుచేయడం జరిగింది. ప్రిన్సిపాల్ రామకళ్యాణి మాట్లాడుతూ కమిటి బాధ్యతలపై వివరించారు. నూతన కమిటీ అధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ నా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, పిల్లల తల్లితండ్రుల నమ్మకాన్ని ఉంచుతానని చెప్పారు. నూతన కమిటీ సభ్యులు అధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాము, క్యాషియర్ దరువు భోజన్న, సభ్యులుగా సునీత, లక్ష్మి, శంకర్, శ్రీనివాస్, జాన్సింగ్, రాజశేఖర్, భూమేష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామ కళ్యాణి, పిల్లల తల్లితండ్రులు, ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# వ్యక్తిగత భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి

**- ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు**

**- ఆర్కే న్యూటెక్ గనిపై భద్రత**

**అవగాహన కార్యక్రమం**



నస్పూర్, ప్రభాతవార్త

ఉద్యోగులందరూ వ్యక్తిగత భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీరాంపూర్ ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిపై శనివారం నా భద్రత-నా బాధ్యత, నా భద్రతే-నా కుటుంబ భద్రత అనే అంశం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గని ఇంచార్జి మేనేజర్ కొట్టె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భద్రతపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ పని స్థలాల్లో నిర్లక్ష్యంతో కాకుండా ఆలోచనతో విధులు నిర్వహించాలని సూచించారు. సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ (ఎస్ఎంపీ), సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపి) ప్రకారం విధులు నిర్వహిస్తే గనుల్లో ప్రమాదాలు జరగవన్నారు. పని స్థలాల్లో ప్రతి ఒక్కరూ తప్పకుండా రక్షణ సూత్రాలు పాటించాలని తెలిపారు. ఉగ్యోగులందరూ తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తే ప్రమాద రహిత సింగరేణి సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో గని ఇంచార్జి మేనేజర్ కొట్టె రమేష్, సంక్షేమాధికారి పాల్ సృజన్, తెబొగకాసం పిట్ కార్యదర్శి ఎం. జంపయ్య, ఫిట్ ఇంజనీర్ రాజగోపాలాచారి, ఇంజనీర్ కృష్ణ, వెంటిలేషన్ అధికారి శంకర్, సర్వే అధికారి పిచ్చేశ్వర రావు, ఎంజీటీ చంద్రమౌళి, వర్క్‌మెన్ ఇన్స్‌పెక్టర్లు కరుణాకర్ రాజు, వెంకటేశం, రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నాకాబంది నిర్వహించిన సిఐ కృష్ణారెడ్డి

జన్నారం, ప్రభాతవార్త



మండలంలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనర్ ఉత్తర్వుల మేరకు శనివారం జన్నారం మండలంలో సిఐ కృష్ణా రెడ్డి, ఎస్సై పోచంపెల్లి సతీష్ వారి సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించారు. మండలంలోని ఇంధన్‌పెల్లి, కలమడుగు, తపాలాపూర్ చెక్‌పోస్టల వద్ద ఉదయం 7 గంటల నుండి 11.30 గంటల వరకు నాకాబంది నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. కొందరు అనుమానితులను విచారించి వారి ఆధార్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణా రెడ్డి వాహనాల తనిఖీలో పాల్గొన్న అధికారులకు పలు సూచనలు చేశారు. అంతే కాకుండా ఈ తనిఖీల వల్ల వివిధ జిల్లాల నుండి మండలానికి వచ్చే గంజాయి మూలాలను అంరికట్టవచ్చున్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనకు వచ్చిన సందర్భంగా బీజేపీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మోడీ గో బ్యాక్ అంటూ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఆవుల నాగరాజు, శ్రీనివాస్, మేకల ఈశ్వర్, కృష్ణమూర్తి, నరహరి, కుమారస్వామి, సత్యనారాయణ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్ట్ రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు శనివారం దాన ధర్మ ట్రస్ట్ ఛైర్మన్ గంటా రాధ ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి కన్వేయిన్స్ డ్రైవర్ సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ ఏఐటీయూసీ కార్యాలయం నందు సింగరేణి కన్వేయిన్స్ డ్రైవర్స్ అసోషియేషన్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి.అన్వర్‌ఖాన్, ఉపాధ్యక్షులుగా బి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వి.రాము, సహాయ కార్యదర్శిగా బి.శ్రీనివాసగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మధుసూదన్‌రావులను ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ఆఫీస్ బెరర్స్ రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, నంబూరి శ్రీను, సుభాని, సురేందర్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 08 :

మణుగూరు పట్టణంలో పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు క్యాంపు ఆఫీసులో మాజీముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. వైఎస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, కనకయ్య, బాజీ, తరుణ్‌రెడ్డి, వెంకట్రావ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, తాటి బిక్షం, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరేంద్ర మోడీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ చేయడానికి శనివారం వస్తున్న సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్కేపి సిహెచ్‌పి, ఆర్కే ఓసిపి, ఆర్కే1ఏ గనులలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు అక్బర్ అలీ మాట్లాడుతూ తెలంగాణకు అన్యాయం చేసిన మోడీ తెలంగాణలో అడుగుపెట్టడానికి వీలు లేదన్నారు. గతంలో ఆర్ఎఫ్‌సిఎల్ ప్రారంభించి ప్రైవేట్ వారికి ధారాదత్తం చేశారని, ఇప్పుడు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ చేయడానికి వచ్చిన మోడీ దీనిని కూడా ప్రైవేట్‌పరం చేస్తాడని, దీంతో కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు. 4 కోడ్‌ల విధాన రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. సింగరేణి ఉద్యోగులను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామని నినదించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులఉు ఇప్పకాయల లింగయ్య, పిట్ సెక్రటరీలు సంజీవ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి వీడాలి

అశ్వాపురం,జులై08,ప్రభాతవార్త.

పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి విడనాడాలని ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు,జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఆర్ మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గత మూడురోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నారు. శనివారం ఆయన అశ్వాపురంలో పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ ప్రకారం వేతనాలు చెల్లించాలని,ఇతర చట్టబద్ధ తహక్కులు, సౌకర్యాలు కల్పించాలని సమ్మెచేస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.పంచాయతీ కార్మికుల శ్రమ ఫలితంగా రాష్ట్రానికి అనేక స్వచ్ఛ అవార్డులు వచ్చాయని,సఫాయన్న నీకు సలామన్న అని ప్రశంసిస్తున్న కేసీఆర్‌కు వారి శ్రమకు తగిన ఫలితం అందించాలని గుర్తించకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.శిబిరాన్ని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ మండల నాయకులు కాంపాటి జీవన్,ఇఫ్టూ మణుగూరు ఏరియా నాయకులు రాజశేఖర్‌రెడ్డి సందర్శించి సంఘీబావం ప్రకటించారు.



**సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మద్దతు :** పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ మణుగూరు సబ్‌డివిజన్ నాయకులు పావురాల లాలయ్య,నల్లమోతు నాగయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## కడెం ప్రాజెక్టులో బోటు ప్రయాణం ప్రారంభం

కడెం, ప్రభాతవార్త :



పర్యాటకులకు ప్రకృతిని ఆరాధించే వారికి కడెం టూరిజం శాఖ వారు తీపి కబురు అందించారు. కడెం జలాశయంలో బోట్ ప్రయాణం పున:ప్రారంభమైందని ఇంచార్జి మేనేజర్ నునవత్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాను వరదనీరు వచ్చి జలాశయంలో చేరడంతో నీటిమట్టం పెరగుతూ వస్తుంది. దీంతో ప్రాజెక్టులో బోట్ ప్రయాణం చేసి కడెం అందాలను తిలకించాలన్నారు. కడెం ప్రాజెక్టు సందర్శనకు వచ్చే సందర్శకులు బోట్ ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ పోస్టర్ తయారీ పోటీలనీ ఘనంగా నిర్వహించాలి

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, యాజమాన్యం కింద పనిచేస్తున్న ఉన్నత పాఠశాలలకు ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్ తయారీ పోటీలను ఘనంగా నిర్వహించాలని డీఈఓ అశోక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) , ఆసిఫాబాద్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ. 500, ద్వితీయ బహుమతిగా రూ. 300, తృతీయ బహుమతిగా 200 అందజేయనున్నట్లు తెలిపారు. ఇంటర్నెట్ మరియు గ్యాడ్జెట్‌ల సురక్షిత ఉపయోగం, పర్యావరణ రక్షణ (పునర్వినియోగం చెత్త రీసైకిల్) వంటి అంశాలపై పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 10న ఆయా పాఠశాలల ప్రధానోపాధాయులు పాఠశాలల స్థాయి నిర్వహించుకుని గెలుపొందిన మొదటి విజేత వివరాలు మాత్రమే ఎంఎన్ఓలకి సాయంత్రం 3 గంటల లోపు పంపించగలరన్నారు. అదే విధంగా పాఠశాల స్థాయిలో మొదటి స్థానం వచ్చిన విద్యార్థిని మాత్రమే జిల్లా స్థాయికి పంపించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

*బెజ్జూర్ ,ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండలంలోని కొత్తగూడా గ్రామంలో శనివారం వివాహిత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఉదయం కిరణ కొట్టుకు వెళ్లిన ఇరుగు పొరుగువారు గమనించి సమాచారం అందించడంతో ఎస్ఐ వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈస్‌గాం విలేజ్ నెం. 4కు చెందిన తుషార్ దేవనాథ్, ప్రియాంక దేవనాథ్ కుటుంబం గత కొన్ని సంవత్సరాలుగా కొత్తగూడలో కిరాణా కొట్టు నడుపుతూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. తుషార్ దేవనాథ్‌కు గత తొమ్మిది నెలల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా ఈ ప్రమాదంలో గాయపడిన అతను గత తొమ్మిది నెలల నుండి కోమాలో ఉన్నాడు. ప్రమాదంలో గాయపడిన అతని చికిత్స కోసం అప్పులు చేసినప్పటికి అతని ఆరోగ్యం బాగుకానందున అప్పులు ఎక్కువై అప్పుల బాధకు తుషార్ దేవనాథ్ భార్య ప్రియాంక దేవనాథ్ (27) ఇంట్లో ఉరి వేసుకొని ఆతన్మత్య చేసుకున్నట్లు మృతురాలి తండ్రి తారక్ దేవనాథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థికి ఐఐటి ఖరగ్పూర్‌లో సీటు

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)కి చెందిన పూర్వ విద్యార్థి జాడి అజయ్ ఐఐటి ఖరగ్పూర్‌లో ఎంటెక్ కోర్సులో సీటు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 6 నుండి 10వ తరగతి వరకు మోడల్ స్కూల్‌లో చదివిన అజయ్ 2017లో పదవ తరగతిలో 9.7 జీపీఏ సాధించి బాసర ట్రిపుల్ ఐటిలో బీటెక్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) పూర్తి చేసినట్లు తెలిపారు. ఆ తర్వాత గేట్ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 8644వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మక విద్యా సంస్థ ఐఐటి ఖరగ్పూర్ డీఎస్ఈలో సీటు సాధించినట్లు పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలంలోని జెండాగూడ గ్రామానికి చెందిన అజయ్ తండ్రి ఆత్మారాం రేషన్ డీలర్ కాగా తల్లి మల్లీశ్వరి గృహిణి, జిల్లాకు చెందిన అజయ్ ఐఐటిలో ప్రవేశ పొందడం గర్వకారణం అని ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అజయ్‌ను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# బీసీ పోస్టుమెట్రిక్ వసతి గృహహాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

*కాగజ్‌నగం ,ప్రభాతవార్త :*




బీసీ పోస్టుమెట్రిక్ వసతి గృహాలకు పొంత భవనాలు మంజూరు చేయాలని కోరుతూ శనివారం ఆర్డీవో రాజేశ్వర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుమ్మిడే భీమేష్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రంలోని బీసీ పోస్టుమెట్రిక్ వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఈ వసతి గృహాలు ప్రారంభించి 12 సంవత్సరాలు గడస్తున్న ఇప్పటికి అద్దె భవనంలో కొనసాగిస్తున్నారని ,సరైన వసతులు లేక అరకొర వసతులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బీసి పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కుమ్రం భీం జిల్లా ఉపాధ్యాక్షులు వసాకే సాయికుమార్, సహాయ కార్యదర్శి సుంకరి సాయికృష్ణ, కమిటి సభ్యులు సిరికొండ నితీష్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర విద్యాలయంలో బోనాల పండగ, ఫ్రెషర్స్‌డే వేడుకలు

*గంగాధర ప్రభాతవార్త:*



గంగాధర మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో నరేంద్ర విద్యాలయ హైస్కూల్‌లో బోనాల పండగ, ఫ్రెషర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు లక్ష్మీదేవిపల్లి, నాగిరెడ్డిపూర్ గ్రామాల్లో పోచమ్మ దేవాలయం వద్ద నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. ఆటపాటలతో నృత్యం చేశారు. విద్యార్థుల నృత్యాలు తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉత్సహంగా ఆనందంగా గడిపారు. నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ విద్యార్థులు నృత్యం చేశారు. పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, జి. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని పెద్దలయెడ గౌరవ మర్యాదలు ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో సౌకర్యాలతో ఉన్నత విద్యా అందించడానికి ఐఐటి కోర్సు కూడా ప్రవేశ పెడుతన్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అద్యాపక బృందం టి అరుణ్, కరుణాకర్, వై తిరుపతి, ఆర్. తిరుపతి, సిహెచ్ పవన్,ఏ .మల్లయ్య, జి. రినా, నాగజ్యోతి, ఎం మణి, తిరుపతి, రేణుక, ఈ. రేణుక, జే. ప్రతిభ, పి. లావణ్య, కె. జయశీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విన్నర్స్ ఏడ్జ్ పాఠశాలలో మెహందీ కార్యక్రమం

*గంగాధర ప్రభాతవార్త:*

గంగాధరలోని మధురనగర్ గ్రామ స్థాయి విన్నర్స్ ఏడ్జ్ పాఠశాలలో విద్యార్థులకు మెహంది కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మెహందీని పెట్టుకుని సందడి చేసారు. విద్యార్థులు మెహందీ గొప్పతనం వివరించారు. ఇటి కార్యక్రమంలో చైర్మెన్ టి. మల్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, టీచర్స్ పాల్గొన్నారు.



## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# పోడు భూముల పట్టాలు పంపిణి

*సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని శనివారం రోజున రైతు వేదికలో పలు గ్రామాల పోడు పట్టాలా లబ్దిదారులకు 421 మందికి జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పోడు భూముల పట్టాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందిస్తున్నారని పోడు భూముల పట్టాలు పంపిణితో గిరిజన ఆదివాసి గ్రామాల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి వల్లనే పోడు రైతులకు పట్టాలు అందుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపిడిఓ రాజేశ్వర్, ఎంపీఓ మహేందర్ రెడ్డి, వైస్ ఎంపిపి సత్యనారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, ఎంపిటిసిలు తుకారాం, సోహెల్ హైమత్, గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరికి గాయాలు

*సిర్పూర్(టి) ,ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి గ్రామానికి చెందని బాంనె గణేష్ 22 పై అడవి పంది దాడి చేసింది. శనివారం రోజున మధ్యాహ్నం సమయంలో పెనుగంగాకి చేపల వేటుకు వెళ్లేటప్పుడు పత్తి చేనులో అడవి పంది ఒక్కసారిగా దాడి చేసింది. దాడి చేయడంతో గణేష్ కింద పడిపోవడంతో మెడ దగ్గర నోటితో కరవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. వ్యవసాయ పనులు చేస్తున్న రైతులు అరవడంతో అడవి పంది అక్కడి నుండి వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. గాయాలైన వ్యక్తిని సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ల సూచనల మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు కుటింభీకులు తెలిపారు.

# బీసీ రాజ్యాధికారం దిశగా అడుగులు

*ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :*



పార్టీలకు అతీతంగా బీసి రాజ్యాధికారం దిశగా బీసీలు అడుగులు వేస్తున్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో బీసి సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసి రాజకీయ ప్లీనరికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 15న ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్‌లో నిర్వహించే రాజకీయ ప్లీనరీ కి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని రాజకీయ అధికారానికి దూరం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసి సంక్షేమ సంఘం నాయకులు పురుషోత్తం బాలేష్, గాజుల జెక్కయ్య, గుర్నూలే మారుతి, జిల్లా యూత్ బీసి సంఘం అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సైదాం నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు కాలనీలలో సీపీఎం పాదయాత్ర

**-పాదయాత్రను ప్రారంభించిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**

**-సంఘీభావం తెలిపిన పట్టణ ప్రముఖులు పాకల దుర్గాప్రసాద్**

**-పాదయాత్రకు మద్దతు తెలిపిన సీపీఐ, టీడీపీ,సామాజిక సంఘాలు**

భద్రాచలం ప్రభాతవార్త:

గోదావరి ముంపు నుండి భద్రాచలం రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ముంపు కాలనీలలో సిపిఎం పాదయాత్ర ప్రారంభం అయింది. పాదయాత్ర ప్రారంభ సభ ఏఎంసీ కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ ప్రారంభ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్యలు ప్రసంగించారు. పోలవరం ముంపు నుండి భద్రాచలానికి ప్రమాదం పొంచి ఉన్నదని సీపీఎం పార్టీ 2007లోనే హెచ్చరించినా పాలకవర్గాలు పెడచెవిన పెట్టాయని విమర్శించారు. గత సవంత్సరం వరదలు భద్రాచలం పట్టణ ప్రజలను భయాందోళనకు గురిచేశాయని అన్నారు. ప్రజల సందర్భంగా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి సైతం వచ్చి భద్రాచలం రక్షణకు చర్యలు చేపడతామని



మాటలు మాత్రమే చెప్పి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. భద్రాచలంలో గెలిచిన అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు భద్రాచలం ముంపు విషయంలో నోరు మెదపకపోవడం సరైనది కాదని అన్నారు. గతంలో గెలిచిన సీపీఎం ప్రజా ప్రతినిధులు వరదల సమయంలో ముంపు ప్రాంతాలను అంటిపెట్టుకొని ఉండి ప్రజలకు అండగా నిలిచేవారని, నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు కాబట్టి కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చించి, భద్రాచలం ముంపు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తక్షణం గోదావరి కలకట్టను మరమ్మత్తులు చేయాలని, కట్టకు ఉన్న స్లూ ఈజ్‌లు రిపేరు చేయించి సమర్ధవంతమైన మోటార్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మొదటి రోజు పాదయాత్ర ముంపు కాలనీలు ఏఎంసీ కాలనీ, అశోక్‌నగర్ కొత్త కాలనీ, రెవెన్యూ కాలనీ, అయ్యప్ప కాలనీలలో కొనసాగింది. పాదయాత్రకు బృందంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, ఎం.రేణుక, సున్నం గంగా, బి.వెంకటరెడ్డి, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, నాదెల్ల లీలావతిలు ఉన్నారు. ప్రారంభ సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, ఎంబి.నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, దొడ్డ రవికుమార్, పట్టణ కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మి, ఉస్తేల జ్యోతి, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ చేగుండి శ్రీనివాస్, ఎస్.రామకృష్ణ, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, సిహెచ్.మాధవరావు, డి.ఫిరోజ్, జి.లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో వందలాది మంది కార్యకర్తలు నడిచారు.

**-పాదయాత్రకు సంఘీభావాల వెల్లువ :** సిపిఎం ముంపు కాలనీల పాదయాత్రకు పట్టణ ప్రముఖులు సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకల దుర్గాప్రసాద్, లయన్స్ క్లబ్ పట్టణ నాయకులు పల్లంటి దేశప్ప, మాల మహానాడు జిల్ల కార్యదర్శి అల్లాడి పాల్‌రాజ్, ఆర్ఎంపీ డాక్టర్ నాగరాజు బృందం సంఘీభావం తెలియజేశారు.

**-పాదయాత్రకు సిపిఐ, టీడీపీ మద్దతు :** ముంపు కాలనీలా సమస్య పరిష్కారం కోసం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ చేపట్టిన పాదయాత్రకు సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అజీమ్ లు తమ మద్దతును తెలియజేశారు.

# "ఆదర్శంగా" నిర్మించారు ..

**-దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల భవన నిర్మాణాన్ని పునఃనిర్మించిన పూర్వ విద్యార్థులు**

**-నేడు ప్రారంభానికి సిద్ధమైన సీఎస్ఐ నూతన పాఠశాల భవనం**

**-పూర్వ విద్యార్థుల కృషిని అభినందిస్తున్న గ్రామపెద్దలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఆ పూర్వ విద్యార్థులు అందరికి ఆదర్శంగా నిలిచారు. తాము చిన్ననాడు అక్షరాలు నేర్చుకున్న ప్రాథమిక పాఠశాల కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకుని స్థానిక విద్యార్థులు అక్షరబుద్దులు నేర్చుకునేందుకు నిలువ నీడ లేక అనేక ఇబ్బందులు



పడుతుండడాన్ని గమనించిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల పునఃనిర్మాణానికి చెయ్యి చెయ్యి కలిపి అడుగులు వేశారు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల కొన్ని సంవత్సరాల క్రితం శిథిలావస్థమైంది. ఎప్పుడో ఆ పాఠశాలలో చదువుకుని పాఠశాల పరిస్థితిని చూసి చలించిన పూర్వ విద్యార్థులైన యామాని శణ్ముఖరావు, ఎం.డీ.జానిపాషా, కే.సూర్యప్రకాషరావు (రాము), భాగ్యలక్ష్మి, కందుకూరి సత్యగణేష్, చిరసాని దుర్గారావు, లగడపాటి రమేష్, సీ.హెచ్.సౌజన్య తదితర మిత్రులందరూ కలిసి పాఠశాల భవన నిర్మాణానికి నడుం బిగించారు. దీంతో సుమారు రూ.10లక్షలు నిధులతో భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. 1800ల 53వ సంవత్సరం నుండి బ్రిటిష్ హయాం నుండి ఉన్న సీఎస్ఐ పాఠశాలకు ఎంతో ఘన చరిత్ర ఉంది. వేలసంఖ్యలో విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని వివిధ రంగాల్లో రాణిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించారు. అంత చరిత్ర కలిగిన పాఠశాల నేడు శిథిలావస్థకు చేరడంతో పూర్వ విద్యార్థులందరూ కలిసి నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. అట్టి భవనం ఆదివారం వివిధ ప్రజాప్రతినిధులు, అధికారులచే ప్రారంభించనున్నారు. పాఠశాల నిర్మించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన బ్యాగులు, బెంచీలు, నోట్ పుస్తకాలు, తదితర మౌళిక సదుపాయాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల పునఃనిర్మించడాన్ని పలువురు గ్రామపెద్దలు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# జననేతకు ఘన నివాళి అర్పించిన చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ

చర్ల ప్రభాతవార్త:

దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా అభిమాన నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా చర్ల కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత కోదండ రామయ్య, ఎంపీటీసీ మడకం పద్మ, ఇందల బుచ్చిబాబు,



యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అలవాల బాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కారంపూడి సల్మాన్‌రాజు, సుందరి సురేష్, పుల్లారావు, శివ ప్రసాద్, బైరెడ్డి జగదీష్, పరిటాల సంతోష్, వెంకట్, సుధాకర్, భాస్కర్, భద్రం, సత్తిబాబు, విద్య సాగర్, రూంజా రాజా తదితరులు పాల్గొన్నారు.

# పోటీ కార్మికులను పెట్టి పొట్ట కొట్టొద్దు ...

**-పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

ఎన్నో సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్మికులుగా పనిచేస్తున్న వారికి పోటీగా పోటీ కార్మికులను పెట్టి వారి పొట్టను కొట్టవద్దని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, కోశాధికారి జీ.పద్మలు అన్నారు. గత కొన్ని రోజులుగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిభిరాన్ని లక్ష్మీనగరంలో సందర్శించి కార్మికులతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అసలు కార్మికులకు రోజుకు రూ.300లే చెల్లించి పోటీ కార్మికులకు రూ.1000లు చెల్లించడం .. ఇదేమీ న్యాయమని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పోటీ కార్మికులను పెట్టి అసలైన కార్మికుల పొట్ట కొడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్మికుల సమ్మెను విచ్చిన్నం చేయడానికి పూనుకున్న కుట్రలు మానుకోవాలని, పంచాయతీ కార్మికులు ప్రమాదంలో మరణిస్తే కుటుంబానికి రూ.10లక్షల పరిహారం చెల్లించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జనాభా లెక్కల ప్రకారం కార్మికుల సంఖ్యను పెంచాలని, బిల్ కలెక్టర్‌లు, కారోబార్‌లను గ్రామపంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు పరిష్కారం చూపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు తోకల నరేష్, భవాని, జానకి, రేవతి, వెంకటేశ్, కన్నయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సాఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం పాత మార్కెట్ నందు వైఎస్ఆర్ విగ్రహానికి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డా.తెల్లం వెంకట్రావు అనుచరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు బొంబోతుల రాజీవ్ మాట్లాడుతూ.. అలాగే వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు చుక్కా సుధాకర్, చీపుర్ల శ్రీనివాస్, ఎస్‌కే.రహీం, యూత్ నాయకులు ఆకుల వెంకట్, మాచినేని భాను, ఆర్కే అలియాస్ రామకృష్ణ, సాయి నాయక్, వేణు, జయంత్ నాయక్, ఎలక్ట్రిషన్ యూనియన్ చిన్న, గాంధీ, నాగేంద్ర, సాయిరాం, భరత్, రవి, చారి, జె.శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రసాద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో ఉన్న పెండింగ్ బిల్లు విడుదల చేయాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

జిల్లాలో సహా రాష్ట్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వాన్ని వెంటనే విడుదల చేసి హాస్టలను సజావుగా సాగేలా చూడాలని హాస్టల్స్‌ని మూసి వేసే పరిస్థితి నివారించాలని, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుని కాపాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీఎస్‌డీయు) భద్రాచలం డివిజన్ కమిటీ డిమాండ్ చేశారు. జిల్లాలో ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో 31 పిఎంహెచ్ కాలేజీ హాస్టల్‌లో 25 జనరల్ హాస్టల్‌ల్లో, 15 ఉన్నది విద్యా సంవత్సరం ప్రారంభం మొదలైందని, గత సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇప్పటికి రాక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు కిరాణా, కూరగాయాల షాపు వద్ద నుండి అప్పులు తెచ్చి విద్యార్థులకు విద్య గత సంవత్సరాన్ని ముగించారని, ఇప్పటివరకు బిల్లులు రాక షాపు యజమానులు వార్డెన్‌ను, ప్రధానోపాధ్యాయులను ఇబ్బందులు పెడుతున్నారని, వారి ఫోన్లు ఎత్తకపోతే నేరుగా హాస్టల్ వద్దకే వస్తున్నారని, ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు లబోదిబోమంటున్నారని, పేద విద్యార్థులు ఆశ్రమ పాఠశాల ఆధారంగా వేల మంది విద్యార్థులు చదువును కొనసాగిస్తున్నారని, బిల్లులు రాకుండా ఉంటే హాస్టల్ విద్యార్థులను రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని, హాస్టల్స్‌ని మూసివేసే ప్రమాదం కూడా ఉంటుందని, జిల్లాలో ఎస్టీ హాస్టల్స్ మొత్తం 76 హాస్టల్స్ ఉన్నాయని, హాస్టల్స్‌ని మూసి వేసే పరిస్థితి ఏర్పడితే హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందని అన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

రామకృష్ణాపూర్ ,ప్రభాతవార్త :



ఏఐటీయూసి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నరేంద్ర మోడీ కాజిపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ చేయడానికి శనివారం నాడు వస్తున్న సందర్భంగా ఏఐటీయూసి ఆధ్వర్యంలో ఆర్కేపి సీహెచ్‌పి, ఆర్కే ఓసిపి, ఆర్కే 1ఏలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తూ తెలంగాణకు అన్యాయం చేసిన మోడీ తెలంగాణలో అడుగుపెట్టడానికి వీలు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏఐటియూసి నాయకులు అక్బర్ అలీ మాట్లాడుతూ గతంలో ఆర్ఎఫ్‌సిఎస్ ప్రారంభించి ప్రైవేటు వారికి ధారాదత్తం ఇప్పుడు కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ చేయడానికి వస్తున్న మోడీ దీనికి కూడా ప్రైవేట్ పరం చేస్తాడని దీనితో కార్మికులకు ఒరిగేదేమీ లేదని తెలిపారు. అలాగే 4 కోడ్‌ల విధానం రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. అదే విధంగా సింగరేణి ఉద్యోగులను కాపాడుకోవడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నామని నినదించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి నాయకులు ఇప్పకాయ లింగయ్య, పిట్ సెక్రటరీలు సంజీవరెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ సబ్సిడీలో
# కుట్టు మిషన్‌ల పంపిణీ

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రం లోని జివి కంప్యూటర్ టెక్నాలజీ ఎజుకేషన్ సొసైటీ వారు కుట్టు మిషన్ శిక్షణ పొందిన స్టూడెంట్స్ కు సబ్సిడీ ద్వారా కుట్టుమిషన్‌లు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సంకోజి రమణ చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు 50 శాతం సబ్సిడీ మీద కుట్టు మిషన్‌లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జివి కంప్యూటర్ ఎజుకేషన్ నిర్వాహకులు విజయ్ మాట్లాడుతూ అన్ని పట్టణ,గ్రామీణ, నిరుద్యోగ యువతకు (18 నుండి 40 సంవత్సరాలు కలిగిన) వారికి కంప్యూటర్ సాఫ్ట్ వేర్ హార్డ్ వేర్ టేలరింగ్,మగ్గం,బ్యూటిషన్ కోర్సులు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌లు ఇవ్వబడును అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రమణ,కార్యక్రమ నిర్వాహకుడు విజయ్‌లను అభినందిస్తూ ఈ అవకాశంను అందరు ఉపయోగించుకోవాలని కోరినారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 2002,2003 సంవత్సరాలలో ఉద్యోగం సాధించిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తపస్ బాధ్యులు అయిల్నేని నరేంధర్‌రావు, వీరమల్ల వెంకటరమణరావు,రొట్టె శ్రీనివాస్,బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,కాశట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నాకాబంది నిర్వహించిన సీఐ కృష్ణారెడ్డి

జన్నారం ,ప్రభాతవార్త :



మండలంలోని పోలీసులు నాకాబంది నిర్వహించారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ఉత్తర్వుల మేరకు శనివారం రోజున జన్నారం మండలంలోని సీఐ కృష్ణారెడ్డి , ఎస్ఐ పోచంపెల్లి సతీష్ వారి సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించారు. మండలంలోని ఇంధనపెల్లి, కలమడుగు, తపలపూర్ చెక్‌పోస్టుల వద్ద ఉదయం 7 గంటల నుండి 11.30 గంటల వరకు నాకాబంది నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణంగా తనిఖీలు చేశారు. వాహన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. కొందరు అనుమాతులని విచారించి వారి ఆధార్ కార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణారెడ్డి వాహనాల తనిఖీలో పాల్గొన్న అధికారులకు పలు సూచనలు చేశారు. అంతే కాకుండా ఈ తనిఖీల వల్ల వివిధ జిల్లాల నుండి మండలానికి వచ్చే గంజాయి మూలలను అరికట్టవచ్చని అన్నారు.

## పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు

### -టిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో టిఎస్‌సిపిఎస్ఇయు సంఘం నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రకు సంబందించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి,బోయినపల్లి ఆనందరావులు మాట్లాడుతూ,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్న ప్రధాన డిమాండ్‌తో కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించ తలపెట్టిన పాత పెన్షన్ సంకల్ప రథ యాత్రకు,ఆగస్టు 12న నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్ర మానికి కూడా పిఆర్టీయుటిఎస్ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ఈయు అధ్యక్షులు గంగాధరి మహేష్,కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్, పిఆర్టీయుటిఎస్ రాష్ట్ర అసోసియేషన్ అద్యక్షులు సంధి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ ప్రసాద్,వూటూరి రాజు, రత్నాకర్ రావు, నాయకులు పరమేశ్వర్, సుదర్శన్, బొమ్మకంటి శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీధర్,ఉమేష్, నవీన్, విజయ్,వంశీ, సుధాకర్, దేవేంధర్, సతీష్, తిరుపతి, అనిల్, శోభన్, గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆషాడ ఉత్సవాల్లో
# మెహిందీ కార్యక్రమాలు

జగిత్యాల,ప్రభాతవార్త :

స్థానిక కరింనగర్ రోడ్డులోని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో, కరీం నగర్ రోడ్ ఆర్య వైశ్య సంఘం మహి ళలు ఆషాడ ఉత్స వాల్లో భాగంగా శనివారం మెహిందీ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వందలాది మంది మహిళలు ఈ కార్యక్రమంలో మెహిందీ అలంకరించుకొని ఆటపాటలతో అలరించారు. అనంతరం అల్పాహారం స్వీకరించారు. ఈనాటి కార్యక్రమంలో కముటాల లక్ష్మి,మార రమాదేవి,లలిత,సుమలత,అవోపా జిల్లా మహిళ అధ్యక్షురాలు మోటూరి అనిత, శ్రీనివాస్, అన్నపూర్ణ, రజిత,శ్రీలత, రజని, కమటాల రవీంధర్,మార కైలాసం,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం, ద్యైద రాజేంధర్,జొన్నల విజయ్‌కుమార్,కొండ రజనీకాంత్,వెంకట రమణయ్య, గోలి భూమయ్య,కోటగిరి హరీష్,కొండూరి కళ్యాణ్,దాస మధుకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సిఎంఆర్ ప్రక్రియ వేగవంతం పూర్తి చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** మంచిర్యాల జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించిన సిఎంఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని బాయిల్డ్, పారా బాయిల్డ్ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లులను తనిఖీ చేయడం జరిగిందని, 2022-23 సంవత్సరానికి గాను జిల్లాలోని రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన సిఎం ఆర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లులు యజమానులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్థానిక నేతలకే అసెంబ్లీ టికెట్ ఇవ్వాలి

### సీఎల్పి నేత భట్టి విక్రమార్కకు మెమోరండం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి ,ప్రభాతవార్త :



గాంధీభవన్‌లో సీఎల్పి నేతభట్టి విక్రమార్కకు బెల్లంపల్లి స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మెమోరాండం అందజేసిన బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఫ్లోర్ మెంబర్ భట్టి విక్రమార్కతో మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గ స్థానిక నేతలకి మాత్రమే టికెట్ కేటాయించాలని తెలియజేశారు. స్థానిక నాయకులకు టికెట్ ఇవ్వడం ద్వారా స్థానిక సుపరిపాలన సుస్థిరవముువుతందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి సీఎల్పీనేభట్టి విక్రమార్క ఈ విషయాన్ని తాను హై కమాండ్ దృష్టికి తీసుకెళ్తానని ఖచ్చితంగా స్థానికులకు టికెట్టు కేటాయించే దిశలో ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆమ్రాజుల శ్రీదేవి, ఓబీసి రాష్ట్ర ఉపాధ్యాక్షులు బండి ప్రభాకర్, డిసిసి మెంబర్ రొడ్డ శారద, బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి, కాసిపేట మండల అధ్యక్షుడు పెద్దన్నపల్లి సర్పంచ్ వేముల కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గెల్లి జయరాం, యాదవ్, ఎం.ఏ అఫ్జల్, మాజీ కౌన్సిలర్ కటకం సతీష్,రోడ్డ శ్యామ్, సిల్వర్ సత్యనారాయణ, గౌస్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు తరలివెళ్ళిన నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

వరంగల్ జిల్లా లో జరిగిన ప్రధాని మోడీ సంకల్ప సభకు వీణవంక మండలం నుండి వివిధ గ్రామాల నుండి బిజెపి ఆధ్వర్యంలో అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా నేతలు పెద్ది మల్లారెడ్డి, నర్సింహ రాజు, నరేష్, మడుగూరి సమ్మిరెడ్డి, మారం తిరుపతి రెడ్డి, మోటం వెంకటేష్, సర్పంచులు ఎనగంటి విజయ శ్రీనివాస్, జ్యోతి సురేందర్ రెడ్డి తో పాటు మండల నేతలు ఐలవేణి కుమార్, ఉడుత కుమార్, ఈడునూరి కుమార్, పుల్లూరి కుమార్, రాసపల్లి కుమార్ లతో పాటు సుమారు రెండు వేల మంది తరలివెళ్ళారు.

# ప్రధాని మోదిని నింధించడం సీఎం కేసీఆర్, కేటిఆర్‌లకు తగదు

### - బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్




*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రయత్నం చేస్తుంటే, ప్రధాని మోదీని నింధించడం సీఎం కేసీఆర్, కేటీఆర్‌లకు తగదని బీజేపీ రాష్ట్ర నాయకులు, బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్ అన్నారు. శనివారం రోజు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ వరంగల్ నగరంలో వివిద అభివృద్ధి కార్యక్రమాలను 6100 కోట్ల రూపాయలతో ప్రారంభోత్సవానికి వస్తే రాష్ట్ర ముఖ్య మంత్రిగా స్వాగతం పలికి మరిన్ని నిధులు తెలంగాణ రాష్ట్రానికి అడిగి అభివృద్ధికి సహకరించాల్సిది పోయి ప్రధాని వస్తున్నాడు అంటే ముఖ్య మంత్రి పారిపోతున్నాడని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సభను బహిష్కరిస్తున్నామని కేటీఆర్ ప్రకటించడంపై ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మీరు ప్రధాని మోదీని బహిష్క రించడం కాదు ప్రజలే మిమ్మల్ని బహిష్కరిస్తారని, అది కేటీఆర్ గమనించాలన్నారు. ప్రధాని సభకు ఎందకు రావడం లేదు ప్రజలకు సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ప్రధాని మోదీ తెలంగాణ ప్రభుత్వానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు 5 లక్షల కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని, కానీ తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించడం లేదని, ప్రజలను తప్పుదారి పట్టిస్తూ బీజేపీని నరేంద్ర మోడీని విమర్శిస్తున్న కేసీఆర్ తెలంగాణకు నువ్వు ఏం చేశావో సమాధానం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పాడని, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, ఇలా అనేక రకాలుగా సీఎం కేసీఆర్ హామీలిచ్చి ప్రజలను మోసం చేశాడని అన్నారు. ప్రధాని వద్దకు వెళ్లకఉండా ముఖం చాటేసి పారిపోతున్నాడని, ప్రధాని వెళ్లిన తర్వాత ప్రెస్‌మీట్‌లు పెట్టి విమర్శించడం అలవాటుగా మారిపోయిందన్నారు. కానీ ప్రజలు దీనిని నిశితంగా గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో టీఆర్ఎస్‌ను, కల్వకుంట్ల కుటుంబాన్ని బహిష్కరించి మీకు సమాధి కడతారని బీజేపీ హెచ్చరిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే నని, బీజేపీ ప్రభుత్వమే మీరు చేస్తున్న అవినీతిని బట్టబయలు చేస్తుందని, చర్యలు తప్పకుండా తీసుకుంటుందని ప్రజలు భరోసానిస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, సీనియర్ నాయకులు ఒడిసెల శ్రీనివాస్, అయ్యన్న గారి రాజేంధర్, పట్టణ ప్రధాన కార్య దర్శులు అల్లం భాస్కర్, రామోజీ నరేష్, ఉపా ధ్యక్షుడు ఒడ్నాల రాజు, బీసీ మోర్చా జిల్లా ఉపా ధ్యక్షుడు తోట సత్యనారాయణ, నాయకులు హను మంత్‌రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ

*కడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు పోడు భూములకు పట్టాల పంపిణీ జాతర జరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే ఆజ్మీర రేఖా నాయక్ అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కడెం మండలంలోని ఎస్కే ఫంక్షన్‌హాల్‌లో కడెం మండల గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేఖానాయక్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ మాట్లాడుతూ అటవీ భూమి హక్కుల పోరాటానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కడెం మండలంలో 750 మంది పోడు భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ పట్టాలిచ్చి పరిష్కరించారని తెలిపారు. రైతు సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్, మండల ప్రజా నాయకులు, పోడు రైతులు పాల్గొన్నారు.

## నేడు మహంకాళి బోనాలు

*కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ ఎఫ్‌కాలనీలో గల మహంకాళీ ఆలయంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే బోనాల జాతర ఆదివారం నిర్వహిస్తున్నట్లు బోనాల కమిటి అధ్యక్షులు తుమ్మ రమేష్ తెలిపారు. బోనాల జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం 1 గంటలకు లారీ చైరస్తా నుండి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించి ఆలయం వద్ద అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారని తెలిపారు. శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## టి9 టికెట్ ఇకనుంచి రాత్రి 9 గంటల వరకు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



జూన్ మాసంలో ప్రవేశపెట్టిన 100 రూపాయలతో 60 కిలోమీటర్ల రాను పోను టి9 టికెట్‌కు విశేష స్పందన లభించడంతో పాటు ప్రయాణీకుల కోరిక మేరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే అమలులో ఉన్న టి9 టికెట్ సమయాన్ని రాత్రి 9 గంటల వరకు పొడగిస్తున్నట్లు డిపో మేనేజర్ సాయన్న తెలిపారు. అలాగే పల్లె వెలుగు బస్సులో మాత్రమే అమలయ్యే టి9 టికెట్‌ను ఇకనుంచి డౌన్ జర్నీలో ఎక్స్‌ప్రెస్ బస్సులో 20 రూపాయలు కాంబి టికెట్‌తో ప్రయాణించవచ్చని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ప్రతీ పల్లె వెలుగు బస్సులో కండక్టర్ వద్ద టి9 టికెట్ లభిస్తుందని, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ పల్లెలను అభివృద్ధి చేసింది, చేసేది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమే

*కడెం, ప్రభాతవార్త :*

నేడు ఖానాపూర్ నియోజకవర్గం కడెం మడలం పాండ్వాపూర్ గ్రామంలో పల్లె పల్లెకు రేఖక్క కార్యక్రమలో భాగంగా ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యామ్ నాయక్ ఆ గ్రామంలో పర్యటించారకు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకం అమలు అవుతుందని అన్నారు. చిన్న సమస్యలు ఉండడం సహజం అని, వాటికి కూడా వెంటనే పరిష్కారం చూపడానికే పెల్ల పల్లెకు రేఖక్క కార్యక్రమం ద్వారా అధికారులను వెంట పెట్టుకుని రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలు విన్నవించినా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నస్పూర్ కేజీబీవిలో ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

*నస్పూర్, ప్రభాతవార్త*

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల స్కూల్‌లో ఇంటర్ అడ్మిషన్లు జరుగుతూన్నయని ఎస్ఓ మౌనిక ఒక ప్రకటనలో తెలిపారు. బైపిసి 40, ఎంపిసి 40 సీట్లకు బాలికలు అడ్మిషన్ పొంద వచ్చునని తెలిపారు. ఎటువంటి డబ్బులు లేకుండా హాస్టల్ వసతితో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 6301547545లో సంప్రదించాలన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఏకం కావాలి

### - ఏఐటియూసి డిప్యూటి జనరల్ సెక్రటరీ ఎస్‌కె బాజీ సైదా

### - నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్మికులు

*నస్పూర్, ప్రభాతవార్త*



బొగ్గు గనుల ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా కార్మికలోకం ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియూసి డిప్యూటి జనరల్ సెక్రటరీ ఎస్‌కె బాజీ సైదా పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్ పర్యటనను నిరసిస్తూ శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు, విభాగాలపై ఏఐటియూసి ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాజీ సైదా మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం, 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడం సరి కాదన్నారు. సింగరేణి ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రయ్య, కిషన్ రావు, సారయ్య, కొమురయ్య, రాజయ్య, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ కుటుంబానికి మంత్రి అల్లోల పరామర్శ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



గాయకుడు సాయిచంద్ కుటుంబాన్ని రాష్ట్ర అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం రోజు హైదరాబాద్‌లో పరామర్శించారు. గుర్రంగూడలోని సాయిచంద్ స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్నారు. తమ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## నేడు ఖానాపూర్ మండలంలో జాన్సన్ నాయక్ పర్యటన

*ఖానాపూర్, ప్రభాతవార్త :*

భుక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ మండలంలో పాత ఎల్లాపూర్ నడింపల్లి, ఒడ్డెర కాలనీ, గోసంపల్లి, దిలావర్‌పూర్, తదితర గ్రామాల్లో పర్యటిస్తారని జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు తెలిపారు. ఈ పర్యటనకు జాన్సన్ నాయక్ యువసేన సభ్యులు, బారాసా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని జాన్సన్ నాయక్ పిఆర్‌వో ప్రకటన విడుదల చేశారు.